# వింత స్నేహితుడు

శ్రీమతి వితాల దుర్గాభాయిగారు

సాయంత్రము 4-15 గంటలకు గ్రంథాలయం యిసుకేస్తే రాలకుండావుంది. అప్పుడే కాలేజి వదలటంచేతనూ, వచ్చేదారిలో వుండడముచేతనూ, కొంతమంది కాలేజిగాళ్ళుకూడా ఆంధ్రగ్రంథాలయంలో వచ్చి చోటుదొరకక చిన్న పెద్దలమధ్యనే కొంచెం చోటుచేసికొని చేతికందిన పేపర్లు చదువుకుంటున్నారు. కాని వారిలో ఒకఆమెమాత్రం చోటుదొరకక ఒకచోటనుంచుని ఆతురతతో ఒక స్థానంకోసం అటూయిటూ చూస్తోంది. ఇదంతా చూస్తోవున్న ఒక పెద్దమనిషి తానుకూర్చున్న కిటికీలోనే కొంచెంప్రక్కగా జరిగాడు ఇక్కడకువచ్చి కూర్చోమన్నట్లుగా. ఆయనకూడా మంచిమనిషిలాగే వున్నాడు. ఆమెను చూడగానే ప్రేమాస్పదమైన చిరునగవును వెలిబుచ్చాడు. ఆమెకూడా ఆయన అయాచితమైన ఆదరణను సంతోషిస్తూ కూర్చుంది. ఒక Puzzle ను solve చేయుటానికై వేళ దాటిపోతుందేమోనని హడావిడిగావచ్చుటచే దీర్ఘనిశ్వాసలు విడుస్తోంది. తాను solve చేయదలచుకొన్న Puzzleకి ఆరోజే ఆఖరు నియమితదినమగుటచే దానిని ఆరోజు సాయంత్రానికి తప్పకుండా పూర్తిచేసి టపాలో పడవెయ్యాలనుకుంది.

* * *

"రామూ నీదగ్గిర రామన్సడిక్షనరీవుందా? ఒక మాటకోసం సరియైన అర్థందొరకక నా మెదడు పాడు చేసుకుంటున్నాను. అన్నట్టు నీవు యీనెల Hindu Weekly లో cross word Puzzle చేస్తున్నావా?" అంది రాజ్యం.

"నేను చూశానుకాని రాజ్యం నేను వట్టి అభాగ్యుడను యీ Puzzles కోసం ప్రతినెలా 10 రూపాయలుపైగా ఖర్చుపెడ్తూవుంటాను. కాని 4,5 తప్పులు వుంటూనేవుంటాయి. నీకేమైనా Prize వచ్చిందా? ఆ వచ్చేవుంటుంది. అందరూ నామాదిరి గానే వుంటారేమిటే! యిప్పుడు కేబులో రామన్స్ డిక్షనరీ లేదుకాని నాగమ్ము డిక్షనరీవుంది కావాలా?" అన్నాడు రాము.

"యిప్పటి కాలపువాళ్ళంతా ఏదో క్రొత్తమాదిరి డిక్షనరీలువ్రాసి డబ్బు సంపాదిస్తున్నారనుకుంటా" అంది నవ్వుతూ. "రామూ నీవు B. A. కదూ చదువుతూవుంటా? మొదటేడా రెండవయేడా?"

'అబ్బే అప్పుడే ఎక్కడండి ఇంకో ఏడువుంది.'
'తర్వాత ఏంచేస్తావు? B. L. చదువుతావా?'
'అవును చదవాలనేవుంది మరి.'

యీసంభాషణ జరుగుతూవుంటేనే రాజ్యం డిక్షనరీచూసి Puzzle పూర్తిచేసి కవరుమీద ఎడ్రస్ వ్రాసి బిళ్ళఅంటించి అదంతా మళ్ళీ ఓమాటు చదువుకొని 'అమ్మయ్య ఏలాగో ఓలాగు పూర్తిచేశాను. తరువాత ఏమవుతుందో! మూడువంతులు Prize రావచ్చును' అంటూ తనచేతిలోని పుస్తకంతో విసురుకుంటూ కూర్చుని చదువుకుంటున్న వాళ్లవైపు చూస్తోంది.

* * *

యింతలో ఒకపొట్టిమనిషి—వేషాన్నిబట్టి ఒక ఆంగ్లోయిండియన్ మాదిరిగా వున్నాడు—వచ్చి రామూ భుజాలమీద గట్టిగా చరిచి Well Ramu! How are you? (రామూ ఏలాగువున్నావు?) మనం బొంబాయిలో కలుసుకున్నప్పుడుకంటే బాగా పూరా వేపోయ్.

ఇదిగో ఇలా చూడు. ఇదేమి మాట్లాడ వేం ఏమైనా అస్వస్థతగావున్నావా? ఏమయ్యా యీ ఏమిమాట్లాడ వేం? ఏమైనా విచారంగావున్నావా? అన్నాడు ఆ ఆంగ్లో ఇండియన్ ఆతురతతో.

రాము తలను ఆంగ్లోయిండియన్ భుజాలమీద ఆన్చి వికారంగా అటూయిటూ తిప్పుతున్నాడు. రాము కిటికీలోంచి క్రిందకిచూస్తూండగా యీ స్నేహితుడు భుజాలమీద ఆపుచేస్తున్నాడు. యిదంతా ఒక్క నిమిషంలో జరిగినమార్పు. రాజ్యం యిదంతా చూస్తూ యీ మార్పుకు చాలా ఆశ్చర్యపోతోంది. క్రితం పదినిముషాలనుంచి నాతో చాలా స్పష్టంగా మాట్లాడుతున్నాడు—ఇప్పుడిది ఏమి వింత? అంది రాజ్యం ఆశ్చర్యంతో.

నీకేమీ వికారంగా కన్పించలేదా.

అబ్బే నాతో మాట్లాడేటప్పుడేమాత్రం వికారంగా వున్నట్లు కనబడలేదు.

చాలా ఆశ్చర్యంగావుందే. నేను యితన్ని నే కలుసుకోవడం. అయ్యోపాపం ఏమిఆపద సంభవించిందో!...అన్నాడు ఆఆంగ్లోఇండియన్ చాలా జాలిమనస్కుడై.

రాజ్యం ఆతురతతో రాము ముఖం చూసి అయ్యో రాము తెలివితప్పినట్లున్నాడు. సోడా తెస్తానాఅని సోడాకోసం అవతలికి పరుగెత్తింది రాజ్యం.

యిదంతా చూస్తున్నవాళ్లు తక్షణం ఆసుపత్రికి తీస్కుకెళ్లండి అనిచెప్పగానే ఆ ఆంగ్లోఇండియను ఎవరి సహాయం అక్కర్లకనే రాముని తనచేతులమీద కారులోనికి ఎక్కించి ఆసుపత్రికి బయలుదేరాడు.

* * *

రాజ్యం సోడా తీసుకొనివచ్చింది కాని ఆమనుష్యులిద్దరూ కనబడలేదు. ప్రక్కవాళ్లనడిగి ఆసుపత్రికి తీసికొనివెళ్ళబడ్డాడని తెలుసుకొని సరే మంచిపనే జరిగిందనుకొంది. తనపుస్తకాలన్నీ తీసుకొని యింటికి వెళ్దామని బయలుదేరిపోతూవుంటే ఆమె Purse కనబడలేదు. కాని రాము Purse మాత్రం అక్కడుంది. అయ్యో తన Purse యిక్కడవుంచి పొరపాటున నా Purse పట్టుకొనివెళ్లినాడు కాబోలు అందులో నా Puzzle cover వుంది: పోస్టు టయిమ్ అయిపోవచ్చింది అనుకుంటూ గబగబా రోడ్డుమీదికి పరుగెత్తి ఒక కారు వెడుతూవుంటే ఆపి దానిలో ఎక్కి ముందుపోతూవున్న పచ్చకారుని కలుసుకోవాలి: త్వరగా కలుసుకుంటే ఇవ్వవలసినదానికన్న రెట్టింపు యిస్తానని డ్రైవరును ఆశపెట్టింది. డ్రైవరు కూడా కారును వేగం హెచ్చించాడు. రాజ్యానికి ప్రక్కనున్న చెట్లుచేమలు ఏమీ కనుపించడములేదు. ఆమెదృష్టి ముందున్న పచ్చకారుపై అతితీక్ష్ణంగా ప్రసరింపజేస్తోంది. Puzzle Post చేయడానికి ఆలస్యమవుతూవున్నందుకు ఆ ఆంగ్లోఇండియనుని నిందిస్తూ వుంది లోపల.

* * *

కొంతదూరంపోగా ఆపచ్చకారు ఒక పురాతనపు బిల్డింగుదగ్గర ఆగివుంది. కిర్ల కారుగూడా ఆకారు ప్రక్కనే ఆపుచేశారు రాజ్యం నింపాదిగా కారులోంచి దిగింది. టైముచూసేటప్పటికి సరిగా 4-50 గంటలు అయింది. యిక టపాలో వేయడానికి 25 నిమిషాలుమాత్రమే time వుంది. పైగా ఆగినరోడ్డు ఊరికి చాలా చివరగావుంది. ఆరోడ్డుమీద ఎక్కడా జనసంచారములేకుండా నిర్మానుష్యంగావుంది. ఆసుపత్రికదా తీసుకొని వెడతానని ఈపెద్దమనిషి తీసుకొని వెడతా! ఆసుపత్రులన్నీ దాటించి ఇక్కడకు తీసుకొచ్చాడేమాయని ఆలోచిస్తోంది. ఆకారుదగ్గరకువెళ్ళి అందులోకి తొంగిచూచింది. అందులో ఎవరూలేరు కాని ఒకమూల ఒకడబ్బాయును కొన్నికూరలుమాత్రం కలవు. ఆడబ్బామీద poison (విషము) అని వ్రాసి వుంది. దానితో రాజ్యానికి అనుమానం ఎక్కువైంది.

భయంకూడాకల్గింది. అదబ్బాను నింపాదిగా బయటకు లాగింది.

డ్రైవర్.

డ్రైవర్ వచ్చాడు.

యిదంతాచూస్తే చాలా చిత్రంగావుంది.

అవును నాకూ ఆలాగేవుంది అన్నాడు డ్రైవరు.

యీ ఆంగ్లోయిండియన్ రామకి ఇక్కడ ఏం సహాయంచేయగలదు. యిదేమీ ఆనుపత్రికూడా కాదే! యీ యిల్లు యీ ఆంగ్లో యిండియన్‌దని కూడా తోచదు. అందుచేత యిదంతాచూస్తే ఆ ఆంగ్లో ఇండియన్ ఏదో మాయచేస్తున్నట్లుగా తోస్తోంది అంది. ఏమైనాసరే యిదంతా నేను కనుక్కోవాలి—యీ విషయంలో నీవుకూడా నాకు తోడ్పడాలంది. డ్రైవరును ఆలాగే సహాయంచేస్తాను అన్నాడు. సరే నేను లోపలికి వెడతాను నీవుమాత్రం గుమ్మందగ్గిరవుండి ఎవరినీ లోనికి రానీయకు అని చెప్పి అవుసరమైతే సహాయంకోసం ఒక యీలను ఆ డ్రైవరువద్దనుంచి తీసుకొని దబ్బా చేతపుచ్చుకొని నింపాదిగా ఇంట్లోకి వెళ్లింది. తలుపులు వేసిలేవు. నింపాదిగా మేడమీదికి ఎక్కింది. పైన ఒకగదిలో కొన్నిమాటలు వినిపిస్తున్నాయి. ఆగది తలుపులు సగంవరకు మాత్రమే వేశివున్నాయి. నింపాదిగా వెళ్లి తలుపుప్రక్కనే నుంచుని వారి సంభాషణ వింటోంది.

"జాన్, యీతనికి తెలివివచ్చినతరువాత కొంచెము సిల్లియ్య" అన్నాడు ఆ ఆంగ్లోయిండియన్ జాన్ అనువానితో—అతనికి తెలివొచ్చేవేళయింది.

జాన్ నేనా తమాషాచేస్తూండగా నీవు చూడవలసినది. ఏమిచేశాననుకున్నావు నేను డాక్టర్ హార్ వద్ద దొంగిలించిన విషసూదితో యితని భుజంమీద గుచ్చాను. అతిసునాయాసంగా ఎవరికీ తెలియకుండా చేశానా పని. ఆసరిని యితను నాబుజాలమీద వాలిపోయాడు యీలోపునే వతనితో కొన్ని ఫలోక్తులు మాట్లాడుతున్నాను. చాలా తమాషాగా జరిగింది. ప్రతివాడు నేనాతని స్నేహితుడననుకున్నారు. అతని ప్రక్కనున్న అమ్మాయి ఏదో కాస్త హడావిడిచేసినది కాని అసలు సంగతి తెలియను—ఏదీ అతనిదగ్గరనున్న Purse యీలాయియ్యి అందులో వజ్రమున్నట్లు ఏలా తెలిసిందనుకున్నావ్.

తామసే చెప్పాడు...అన్నాడు జాన్ ఓహో అయితే రహస్యవిషయాలు వెల్లడిచేయకుండా అతనికి కూడా ఓమారు బుద్ధిచెప్పాలన్నమాట.

యితని కింకా తెలివిరాలా ?

యీ సంభాషణతో రాజ్యానికి సంగతంతా గ్రాహ్యమయింది. కాళ్లు వణుకుతూవున్న ధైర్యంతో అక్కడే నుంచుంది యింకా విందామని—

జాన్ యిగ్గాచూడు ఇందులో వజ్రమేది...... ఆ సంచిని గట్టిగా బల్లమీద విసిరిపారేశాడు.

రామూదగ్గరకు వెళ్లి అతన్నిబాగా గుంజాడు.

లే...లే...నీవు మెళుకువగానున్నట్లు నాకు తెలుసును. నాతో తమాషాచేయకు చెప్పు వజ్రమేం చేశావో.

అది నా Purse లో వుంది. అన్నాడా రాము బుద్ధిలేక

ఏదీ చూపించమని దానిని మీదపారేశాడు.

యిది నా Purse కాదు రాజ్యానిది అన్నాడు రామూ.

ఆ...లా...గా అయితే పొరపడిచాలా తెలివి తక్కువపనిచేశామే అని వ్రేలుకరచుకొన్నాడు.

నేను వెళ్లవచ్చునాఅండీ.

వీలులేదు వజ్రంమాట చెపితేనేగాని నిన్నుగుమ్మం దాటి అడుగుపెట్టనివ్వమన్నాడు కోపంతో. రాజ్యానికెక్కడా కోపం ఆగటంలేదు. అది తప్పనిసరిగా రామూకి సహాయంచేసే సమయమనుకొంది. నిశ్శబ్దంగా రెండుసెకండ్లు గడిచాయి. హఠాత్తుగా తలుపు తెరువబడింది. లోపలి ముగ్గురు తెల్లబోయారు. ఆంగ్లో